విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 04, ఆగస్టు 2025

కేజీబీవీ హాస్టల్ విద్యార్థుల ప్రాణాలను కాపాడాలి

విశాలాంధ్ర - నంద్యాల : స్థానిక బేతంచెర్ల పట్టణంలో ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నందు సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, మండల కార్యదర్శులు ప్రదీప్, మధుల ఆధ్వర్యంలో నిరసన నిర్వహించి అనంతరం మాట్లాడుతూ బనగానపల్లె రహదారిలో ఉన్న కేజీబీవీ గురుకుల పాఠశాలలో విద్యార్థినీల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ గురుకుల పాఠశాలలో నాలుగు రోజుల క్రితమే ఒక విద్యార్థిని లలిత మాధురి 8వ తరగతి చనిపోయిన సంఘటన మరవకముందే మళ్లీ శనివారం సాయంత్రం కేజీబీవీ గురుకుల పాఠశాలకు చెందిన విజయలక్ష్మి 9వ తరగతి, నాగభవాని ఏడవ తరగతి, విద్యార్థులు తీవ్రమైన అస్వస్థతకు గురైతే వారిని పట్టించుకునే నాథుడే లేడని విద్యార్థులు బాగోగులు చూడాల్సిన అధికారులు అందుబాటులో లేక ప్రాణాపాయ స్థితిలో విద్యార్థులు కొట్టుమిట్టాడుతున్నారని స్థానికంగా ఉండవలసిన వార్డెన్, నాన్ టీచింగ్ స్టాఫ్ విద్యార్థులను పట్టించుకోకపోవడంతో విద్యార్థుల ప్రాణాలు గాలిలో దీపమయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేజీబీవీ గురుకుల,పాఠశాలలో విద్యార్థినిల మరణాలపై తక్షణమే సమగ్రమైన విచారణ జరపాలని బాధ్యులపై శాఖ పరమైన చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవో ఎంపీపీ జడ్పీటిసిలకు అందజేశారు. స్పందించిన వారు మాట్లాడుతూ సమావేశ అనంతరం పాఠశాలకు వెళ్లి విచారణ చేసి వాస్తవ విషయాలను తెలుసుకొని విద్యార్థినిలకు సరైన వసతులు కల్పించే ప్రాణాపాయం లేకుండా చూస్తామని నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తామని హామీ ఇచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ నాయకులు బాలు, మదన గోపాల్, భరత్, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ మండల నాయకులు ఫారుక్, ఖదీర్, బాలు, మారుతి, శివ, మధు, గణేష్, మనోజ్, అస్లాం, పురేంద్ర, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

పీజీఆర్ఎస్ కార్యక్రమానికి కలెక్టర్ రాజకుమారి గణియా..

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నేడు ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదివారం తెలిపారు. సోమవారం ఉదయం 11:30 గంటలకు ఆత్మకూరు ఆర్డీవో కార్యాలయంలో జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించడం జరుగుతుంది. జిల్లా అధికారులందరూ ఉదయం 11.00 గంటలకు ఈ కార్యక్రమానికి తప్పక హాజరుకావాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఆత్మకూరు డివిజన్ పరిధిలోని ప్రజలు తమ దరఖాస్తులను జిల్లా కలెక్టర్‌కు సమర్పించి సమస్యలు పరిష్కరించుకోవచ్చునన్నారు. అలాగే నంద్యాల కలెక్టరేట్ తోపాటు మండల, డివిజన్ కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి యధావిధిగా విజ్ఞప్తులు స్వీకరిస్తారని చెప్పారు.

రాష్ట్ర పబ్లిసిటీ జాయింట్ సెక్రటరీగా

అబ్దుల్ ఖాదర్ జిలాని నియామకం

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : వైసిపి అధినేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం వైసీపీ రాష్ట్ర పబ్లిసిటీ జాయింట్ సెక్రటరీగా బి.అబ్దుల్ ఖాదర్ జిలాని నియామకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వైసీపీ రాష్ట్ర పబ్లిసిటీ జాయింట్ సెక్రటరీ బి.అబ్దుల్ ఖాదర్ జిలాని మాట్లాడుతూ నాపై నమ్మకంతో వైసిపి అధినేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డిలు అవకాశం కల్పించడం పట్ల వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. వైసీపీ పార్టీ బలోపేతానికి అభివృద్ధి చేస్తానని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

కార్మికులు మరణించడం దురదృష్టకరం

విశాలాంధ్ర - బనగానపల్లె: క్వారీ ప్రమాదంలో ఆరుగురు కార్మికులు మరణించడం అత్యంత దురదృష్టకరమని రోడ్లు భవనాలు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. బాపట్ల జిల్లా బల్లికురవ క్వారీ ప్రమాద ఘటనలో ఆరుగురు కార్మికులు మృతిపై విచారం వ్యక్తం చేస్తూ మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. క్వారీ ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

రోడ్డు ప్రమాద సూచికలకు రంగులు

విశాలాంధ్ర - వెలుగోడు : జాతీయ రహదారులలో హేచ్చరిక బోర్డులు సరిగా కనిపించక, యువకులు అతి వేగంగా వాహనాలు నడపటం వల్ల ప్రమా దాలు జరుగుతున్నాయని వెలుగోడు ఎస్.ఐ సురేష్ తెలిపారు. వెలుగోడు టు ఆత్మకూరు రోడ్డులో స్పీడ్ బ్రేకర్లకి ఎస్సై దగ్గరుండి వాహనదారులకు స్పీడ్ బ్రేకర్స్ కనిపించే విధంగా వైట్ పెయింట్ ఆదివారం వేయించారు. అంతేకాకుండా అడ్డంగా ఉన్న చెట్లల్లో బోర్డు పై యారో మార్క్‌ని కనిపించే విధంగా సరి చేశారు. ప్రమాదాల నివారణకు ఎస్ఐ, పోలీస్ సిబ్బంది చేస్తున్న కృషికీ వాహనదారుల తరఫున స్థానిక ప్రజా సంఘాల నాయకులు , వివిధ పార్టీల నాయకులు ఎస్.ఐ కీ ధన్యవాదాలు తెలియజేశారు.

విశేష పూజలు.. సాగునీరు విడుదల

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని బోయలకుంట్ల గ్రామంలో మండల టిడిపి కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి మరియు గ్రామ ప్రముఖుల ఆధ్వర్యంలో రంగరాజు చెరువు గట్టుపై ఉన్న గంగమ్మ తల్లికి విశేష పూజలు నిర్వహించి రైతన్నలకు సాగునీరు విడుదల చేశారు. ఆహ్లాదకర వాతావరణంలో సంప్రదాయబద్ధంగా తెప్పోత్సవం నిర్వహించారు. తెప్పోత్సవం సందర్భంగా గ్రామ ప్రజలు బోనాలు సమర్పించెంచేందుకు మేళతాళాలు మంగళ వాయిద్యాల నడుమ రంగరాజుల చెరువు వరకు ఊరేగింపుగా వెళ్లి గంగమ్మ తల్లి విగ్రహానికి శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో పాడిపంటలతో సుభిక్షంగా జీవించాలని గంగమ్మ తల్లిని వేడుకున్నట్లు తెలిపారు. సాంప్రదాయంలో భాగంగా గొర్రెను బలి సమర్పించేందుకు తెప్పపై చెరువులోకి వదిలారు.

అనంతరం నీటితో నిండి తొణికిసలాడుతున్న రంగరాజు చెరువు స్లూయిస్ గేట్లు ఓపెన్ చేసి రైతుల సాగునీటి అవసరాల కోసం నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ చెరువు ప్రెసిడెంట్ వైస్ ప్రెసిడెంట్ మరియు నీటి సంఘం ప్రెసిడెంట్లు మరియు కూటమి ప్రభుత్వ కార్యకర్తలు గ్రామ ప్రజలు అధిక టీ పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

విశాలాంధ్ర - బనగానపల్లె : మండల పరిధిలోని నందవరం గ్రామంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు కడప పట్టణానికి చెందిన కీ.శే.బొలిశెట్టి గురుప్రసాద్ ధర్మపత్ని కీ.శే.హైదరమ్మ జ్ఞాపకార్థం వారి తమ్ముడు బొలిశెట్టి జయరాం ధర్మపత్ని ధనలక్ష్మి వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు రూ.50వేల116 చందాను డెవలప్ మెంట్ కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి సమక్షంలో ఆదివారం ఆలయ అర్చక వేదపండితులకు అందచేశారు.

భవన నిర్మాణ కార్మికుల

సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

విశాలాంధ్ర - డోన్: భవన నిర్మాణ కార్మికులు నవరత్నాలకు మాజీ ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వం కోట్లాది రూపాయలు వాడుకొని దాదాపు 50 వేల భవనిర్మాణ కార్మికుల పెండింగ్ క్లేములు పరిష్కారం చేయాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయుసి డోన్ నియోజకవర్గం అధ్యక్షులు ఎం.పుల్లయ్య,ఆర్ సిసి బిల్డింగ్ వర్కర్స్ అధ్యక్షులు సుధాకర్ నాయుడు గౌరవాధ్యక్షులు యాడికి రహిమాన్, ఉపాధ్యక్షులు విజయ మోహన్ నాయుడు అన్నారు. ఎన్నోమార్లు ఆందోళన చేసిన జగన్ ప్రభుత్వం మోసం చేసిందని నేడు అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ఎన్డీఏ ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గెలిచిన వెంటనే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించి కార్మిక సమస్యలు పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చి ఇప్పటివరకు పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహించారు. భవన నిర్మాణ కార్మికులు చమటోడ్చి బిల్డింగ్ ఓనర్ల నుండి వచ్చిన చెస్సు రూపంలో డబ్బులు కార్మికుల కడుపు కొట్టి ప్రభుత్వం ఇస్తున్నట్లు కార్మిక డబ్బులను సంక్షేమ పథకాలకు మళ్లించి బిల్డింగ్ వర్కర్స్ మోసం చేసిందని ప్రమాదం జరిగిన సమయంలో మరణించిన కుటుంబాలకు లేదా వికలాంగులుగా మారిన కార్మికులకు పెళ్లి పథకం కాన్పులు పిల్లల స్కాలర్షిప్స్ ఇలా అనేక భవన నిర్మానాల సంక్షేమ సంక్షేమానికి ఉపయోగపడకుండా అధికార పాలకులు భవనిర్మాణ కార్మికులను మోసం చేస్తున్నారని తొందరలోనే ఏఐటియుసి నంద్యాల జిల్లా ఆధ్వర్యంలో పోరాటానికి దిగుతామని భవనిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టంలో ఉన్నటువంటి డబ్బులను అలాగే కార్మిక హక్కులను సాధించడానికి బిల్డింగ్ వర్కర్స్ అన్ని రంగాల కార్మికులంతా ఐక్యమై పోరాటానికి దిగుతామని ప్రభుత్వాలు కళ్ళు తెరిపించే విధంగా పోరాటాలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ సి సి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు భాష, అర్జున్,పెద్దపదు, కాశి, కోదండ రాముడు, ఇమామ్, రామంజి అనేకమంది బిల్డింగ్ వర్కర్ యూనియన్ కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ స్నేహితుల దినోత్సవం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఆదివారం ప్రపంచ స్నేహితుల దినోత్సవం నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేశుల నాగరాజు అధ్యక్షతన లయన్స్ క్లబ్‌లో, దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీవి రమణయ్య అధ్యక్షతన దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో జరిగిన ఈ ఉత్సవాలలో సభ్యులు పరస్పరం ఫ్రెండ్షిప్ డే రిస్ట్ బ్యాండ్ (స్నేహితుల దినోత్సవ మణికట్టు బ్యాండ్) కట్టుకుని శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ కు, దివ్యాంగుల సంక్షేమ సంఘానికి విశేష సేవలందిస్తున్న డాక్టర్ రవికృష్ణ ను గజమాల, శాలువలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ ఆపదలో ఆపన్న హస్తం అందించే వారే నిజమైన స్నేహితులన్నారు. కుల, మత వర్గాలకతీతంగా, ధనిక, పేద తేడాలు లేకుండా ఉండే స్వచ్ఛమైన స్నేహం జీవితాంతం నిలుస్తుందన్నారు. లయన్స్ క్లబ్, దివ్యాంగుల సంక్షేమ సంఘం, కళారాధన, క్రీడా సంఘాలు, ఐఎంఏ తరపున సేవా కార్యక్రమాలు ఈ సంస్థల సభ్యుల స్నేహ సహకారంతో నిరంతరం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు సోమేశుల నాగరాజు, తాతిరెడ్డి భాస్కర రెడ్డి, కోశాధికారి అమిదేల జనార్ధన్, రీజియన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, జోన్ చైర్మన్ నిజాముద్దీన్, దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎంపీవి రమణయ్య, ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి, కార్యదర్శి రామలింగం, లయన్స్ క్లబ్ సభ్యులు, దివ్యాంగుల సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసేదెన్నడు..!

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : రాయలసీమలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని రాయలసీమ సాగు నీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి డిమాండ్ చేశారు. కరువు సీమకు సాగు, త్రాగు నీరిచ్చి ప్రజల జీవితాలలో వెలుగులు నింపడానికై నాలుగు దశాబ్దాల కిందట మొదలైన తెలుగుగంగ, గాలేరు - నగరి, హంద్రీ - నీవా ప్రాజెక్టులు నేటికీ పూర్తి కాకపోవడం, పంట కాలువలు లేకపోవడం వలన రాయలసీమ ప్రాజెక్టుల కింద వున్న లక్షలాది ఎకరాలకు నేటికీ సాగునీరు అందకపోవడంలో వున్న వైఫల్యాలను, వాస్తవ పరిస్థితి ప్రపంచానికి తెలుపడానికై " ఆలోచనపరుల వేదిక "నాయకులు విశ్రాంత ఐపి యస్ అధికారి ఏ.బి. వెంకటేశ్వరరావు నేతృత్వంలో రైతు సేవా సంస్థ అధ్యక్షులు అక్కినేని భవానీప్రసాద్, సాగునీటి రంగ విశ్లేషకులు తుంగ లక్ష్మినారాయణ, సామాజికవేత్త జొన్నలగడ్డ రామారావు రాయలసీమ ప్రాజెక్టుల సందర్శనకు వస్తున్నారని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి ప్రకటించారు. ఆదివారం నంద్యాల సమితి కార్యాలయంలో దశరథరామిరెడ్డి మాట్లాడుతూ తుంగభద్ర, శ్రీశైలం ప్రాజెక్టులకు సాధారణంగా కంటే నెలరోజుల ముందే వరదలు వచ్చినప్పటికీ రాయలసీమ ప్రాజెక్టులకు నీటిని విడుదల చేయకుం డా, తుంగభద్ర డ్యాంకు వచ్చిన వరదలను తుంగ భద్ర నదికి, శ్రీశైలం ప్రాజెక్టులకు వరదలు వచ్చిన నీటిని విద్యుత్ ఉత్పత్తి పేరుతో నాగార్జునసాగర్‌కు తరలిస్తుండటంతో ఈ నేపథ్యంలో నీటిని తుంగభద్ర ఎగువ, దిగువ కాలువలకు, కేసి కెనాల్ నీటిని విడు దల చేయాలని, పోతిరెడ్డి పాడు ద్వారా గాలేరునగరి, ఎస్ఆర్ బిసి, తెలుగు గంగ ప్రాజెక్టులకు నీటి విడు దల చేయాలని, మల్యాల ద్వారా హంద్రీనీవాకు నీటి ని విడుదల చేయాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి, వివిధ ప్రజా సంఘాలు, సిపిఐ పార్టీతో కలసి పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించింది. దీనికి స్పందించి నీటి విడుదలను తక్షణమే చేపట్టిన పాలకులు పూర్తిస్థాయిలో రాయలసీమ ప్రాజెక్టులకు నీటిని విడుదల చేయని పరిస్థితి నేటికీ కొనసాగు తూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాయలసీ మలో ప్రతి ఎకరాకు నీళ్లు ఇస్తున్నామనే ప్రకటన ఆర్భాటం ఒకవైపు, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా లక్ష క్యూసెక్కుల నీటిని రాయలసీమకు తరలిస్తూ శ్రీశైలం రిజర్వాయర్ అంతా ఖాళీ చేస్తు న్నారన్న తెలంగాణ నుండి అవాస్తవ ప్రకటనలతో రాయలసీమను దోషిగా చూపుతూ తీవ్ర అన్యా యం చేస్తు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో వాస్తవ పరిస్థితులు ఏమిటో తెలుసు కొని, ప్రాజెక్టుల నిర్వహణ, నిర్మాణం ప్రజల సంక్షే మం కోసమే చేపట్టేలాగా పాలకులపై ఒత్తిడి పెంచే దిశగా ఆగస్టు 5,6వ తేదీలలో ముచ్చుమర్రి, మల్యాల ఎత్తిపోతల పథకాలను, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులే టర్, బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్, వెలుగోడు రిజర్వా యర్, గోరకల్లు, అలగనూరు, సుంకేసుల బ్యారేజ్‌ల సందర్శన కార్యక్రమం, ఆరవ తేదీ మూడు గంటలకు ఎస్టియు భవన్ కర్నూలులో పత్రిక విలేకరుల సమావేశాన్ని "ఆలోచనపరుల వేదిక" ఏర్పాటు చేసిందని తెలిపారు. సమితి ఉపాధ్యక్షులు వై.యస్. రెడ్డి, ఏరువ రామచంద్రారెడ్డి, కార్యవర్గ సభ్యులు చెరుకూరి వెంకటేశ్వర నాయుడు, నిట్టూరు సుధాకర్ రావు, న్యాయవాది అసదుల్లా, భాస్కర్ రెడ్డి, కొమ్మా శ్రీహరి, రాఘవేంద్ర గౌడ్, మహమ్మద్ పర్వేజ్, పట్నం రాముడు, తదితరులు పాల్గొన్నారు.

రేపు ప్రమాణ స్వీకారోత్సవం..

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల అధ్యక్ష మండల (నంద్యాల డయాసిస్ బిషప్) పీఠాధిపతిగా ఎన్నికైన రెవరెండ్ సంతోషి ప్రసన్నరావు ప్రమాణ స్వీకారోత్సవ ప్రతిష్ట కార్యక్రమం ఈనెల 5వ తేదీ మంగళవారం నిర్వహిస్తున్నట్లు నంద్యాల డయాసిస్ సెక్రటరీ స్టాన్లీ విలియమ్స్ తెలిపారు. గత ఏడాదిలో నంద్యాల అధ్యక్ష మండలపు పీఠాధిపతి ఎంపికకు జరిగిన ఎన్నికల్లో అర్హత సాధించిన రెవరెండ్ సంతోష్ ప్రసన్నరావును చెన్నైలోని సినాడ్ అధికారులు ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా పీఠాధిపతి ప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఊరేగింపు, బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సీనాడు మోడరేటర్ రూబెన్ మార్క్, జనరల్ సెక్రెటరీ ఫెర్నాండేజ్ తదితర అధికారులు ఈ కార్యక్రమానికి హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. అలాగే నంద్యాల డయాసిస్ లోని గురువులు, సంఘస్తులు కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని యర్రగుంట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి ఎంపీటీసీ కమతం జయరామిరెడ్డి పాలాభిషేకం చేశారు.రైతుల సంక్షేమం కోసం సూపర్ సిక్స్ పథకంలో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం అమలు చేసిన సందర్భంగా పాలాభిషేకం చేశామని టిడిపి నాయకులు తెలిపారు. గత ప్రభుత్వం రూ.13వేలు ఇచ్చేది కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.20వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలలో ప్రతి ఒక్క హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నదని ఎంపిటిసి అమృతం జయరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్బారెడ్డి, రామ్మోహన్, శ్రీరాములు, జాకీర్, టిడిపి, భూమా, అభిమానులు పాల్గొన్నారు.

సంతానం లేని దంపతులకు కౌన్సిలింగ్

విశాలాంధ్ర-గడివేముల : గడివేముల మండల కేంద్రమైన గడివేముల శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాల నందు ఆదివారం నాడు ప్రైమ్ ఫ్లస్ ఫెర్టిలిటీ సెంటర్ వారి ఆధ్వర్యంలో మేనేజింగ్ డైరెక్టర్ అనిల్ కుమార్, వైద్యురాలు అపురూప సంతానం లేని దంపతులకు కౌన్సిలింగ్ నిర్వహించి ఆడవారికి, మగవారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివాహాలు జరిగి దాదాపు రెండు సంవత్సరాల నుండి పది సంవత్సరాలు పైగా ఉన్నవారు సంతానం కాలేదని దిగులు చేరాదని తెలిపారు. ఫైన్ ఫ్లస్ ఫెర్టిలిటీ ఆధ్వర్యంలో అనుభవం కలిగిన వైద్యులతో అత్యాధునిక పరికరాలతో అందరికీ అందుబాటులో ఉంటూ సంతానం లేని దంపతులు నిరుత్సాహ పడకుండా అన్ని రకాల పరీక్షలు నిర్వహించి సంతానం కలిగేలా చికిత్స అందిస్తామని తెలిపారు. 25 వేల విలువగల పరీక్షలను సంతానం లేని దంపతులకు ఉచితంగా నిర్వహించామని గడివేములలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో దాదాపు 30 మందికి సంతానం లేని దంపతులకు వైద్య పరీక్షలు నిర్వహించామని మేనేజింగ్ డైరెక్టర్ అనిల్ కుమార్ తెలిపారు. చాలామందికి గర్భసంచిలోని సమస్యలు మరియు వీర్యకణాల సమస్యలు నీటి బుడగల సమస్యలు ఉన్నాయని తెలిపారు. సంతానం లేనివారు ధైర్యంగా ఉండాలని సంతానం లేని వారికి కర్నూల్ లోని ప్రైమ్ ఫ్లస్ ఫెర్టిలిటీ లో అన్ని సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. వైద్య పరీక్షలు నిర్వహించిన 30 మంది సంతానం లేని దంపతులకు ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు.

ప్రమాదకరంగా గుంతలు

విశాలాంధ్ర - చాగలమర్రి : చాగలమర్రి మండలం మల్లెవేముల గ్రామ సమీపంలో వైఎస్సార్ కడప జిల్లా వైపు దారి వెంట ఇరువైపులా పెద్ద పెద్ద గుంతలు ఉన్నాయి. మల్లె వేముల సమీపంలో గతంలో రహదారి నిర్మాణం కోసం మట్టిని తవ్వారు. కొందరు గని గుంతలు తీశారు. ఇది రహదారికి ఇరువైపులా చెరువును తలపించేలా ఉంది. ఈ దారి వెంట రహదారి ఇరువైపులా ఎలాంటి రక్షణ గోడ లేదు. నిత్యం వందలాది వాహనాలు ప్రయాణం చేస్తున్నారు. అజా గ్రత్తగా వెళ్తే పెను ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ఆర్అండ్బి అధికా రులు స్పందించి రహదారికి ఇరువైపులా రక్షణ గోడ నిర్మించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

దొంగతనం కేసుల్లో నిందితులు అరెస్టు

నిందితుల నుంచి బంగారు, వెండి నగలు స్వాధీనం

విశాలాంధ్ర - ప్యాపిలి : సర్కిల్ పరిధిలోని పలు గ్రామాల్లో దొంగతనానికి పాల్పడిన దొంగలను పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు స్థానిక సర్కిల్ కార్యాలయంలో సిఐ వెంకటరామిరెడ్డి, జలదుర్గం ఎస్ఐ నాగార్జున ఆదివారం విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలు వెల్లడించారు. అనంతపురం జిల్లా యాడికి పట్టణానికి చెందిన జోగిరాజు అలియాస్ రాజకుల్లాయప్ప, గుత్తి మండలం తొండపాడు గ్రామానికి చెందిన మునగాల సుంకన్నను బావిపల్లి క్రాస్ రోడ్డు వద్ద అరెస్టు చేసినట్లు సిఐ, ఎస్సైలు తెలిపారు. నిందితుల నుంచి 5 తులాల బంగారు నగలు, పది తులాల వెండి కాళ్ల పట్టీలు స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్ పంపినట్లు తెలిపారు. నిందితుడు జోగిరాజు మే 19వ తేదీ హుసేనాపురం గ్రామంలో రాసి పోగుల నాగరాజు ఇంటి తాళాలను పగులగొట్టి చోరీకి పాల్పడినట్లు తెలిపారు. ఇదే గ్రామంలో జూన్ 13వ తేదీ లోటావత్ శంకర్ నాయక్ ఇంటి తాళం పగలగొట్టి బంగారు నగలు, కాళ్ల పట్టీలు దొంగతనం చేసినట్లు తెలిపారు. జూలై 7వ తేదీ మామిళ్ళపల్లి గ్రామంలో ఎర్రగుంట్ల రామాంజనేయులు ఇంటి తాళం పగలగొట్టి బంగారు, వెండి నగలు అపహరించాడన్నారు. అపహరించిన సొమ్ములో కొంత సొమ్మును విక్రయించడానికి మునగాల సుంకన్నకు ఇచ్చాడు. నిందితుడు జోగిరాజు మిక్సీలు, గ్యాస్ స్టవ్‌లు రిపేరు చేస్తానని సైకిల్ పై తిరుగుతూ తాళం వేసిన ఇళ్లను గుర్తించి దొంగతనాలకు పాల్పడేవాడని తెలిపారు. గతంలో జోగి రాజుపై తాడిపత్రి టౌన్ పోలీస్ స్టేషన్లో కూడా కేసులు నమోదైనట్లు తెలిపారు. కేసు చెల్లించిన జలదుర్గం ఎస్ఐ నాగార్జున, హెడ్ కానిస్టేబుల్ నీలకంఠ, పి పిసీలు మాధవరెడ్డి, వెంకటరాజు, మాదన్న, నరసయ్య, మద్దిలేటి, అశోక్ కుమార్, హోంగార్డులు హుస్సేన్ భాష, మహబూబ్బాషాలను సిఐ అభినందించారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 04, ఆగస్టు 2025

ఆదోని వాసికి జాతీయ అవార్డు


ఫైల్ ఫోటో

విశాలాంధ్ర - ఆదోని : పట్టణానికి చెందిన ఫైట్ మాస్టర్ నందుకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ చలనచిత్ర అవార్డుల్లో స్టంట్ కొరియోగ్రఫీ విభాగంలో హనుమాన్ సినిమాకు గాను నేషనల్ అవార్డు స్టంట్ కొరియోగ్రాఫర్ ఆదోని వాసి నందుకు రావడం పట్ల పట్టణ ప్రజలు, సినీ అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తేజ సజ్జ హీరోగా ప్రశాంత్ వర్మ డైరెక్టర్ గా వచ్చిన హనుమాన్ చిత్రానికి బెస్ట్ యాక్షన్ డైరెక్షన్ విభాగంలో స్టంట్ కొరియోగ్రాఫర్ నందు మరియు పృథ్వీలకు 71వ జాతీయ చలనచిత్ర అవార్డుల్లో చోటు దక్కింది. ఆదోని పట్టణం అమరావతి నగర్‌లో నివాసముంటున్న కన్నయ్య, అల్లేమ్మల మొదటి సంతానమైన నందు చిన్నప్పటినుండి హీరో కమల్ హాసన్, హీరో సుమన్ల సినిమాలో చూసి సినిమాలపై ఆసక్తి పెంచుకొని సినీ ఫీల్డ్ లో ఎలాగైనా మంచి స్థానాన్ని పొందాలనే లక్ష్యాన్ని పెట్టుకొని 1988లో హైదరాబాద్ వెళ్లడం జరిగింది. 1992లో సీనియర్ ఫైట్ మాస్టర్ రాజు వద్ద అసిస్టెంట్ ఫైట్ మాస్టర్‌గా పదేళ్లు పనిచేయడం జరిగింది. 2000లో సంవత్సరంలో మొట్టమొదటిసారి ఫైట్ మాస్టర్‌గా సుమన్ హీరోగా మేజర్ సూర్య సినిమాకు పని చేయడం జరిగింది. ఆ తర్వాత తెలుగు, తమిళ్, భోజ్పురి, మరాఠీ, ఒరియా, బెంగాలీ, కన్నడ భాషల్లో దాదాపు 400సినిమాల దాకా ఫైట్ మాస్టర్‌గా పనిచేయడం జరిగింది. స్టంట్ కొరియోగ్రాఫర్ రాజు వద్ద అసిస్టెంట్‌గా చేరి సిని ప్రస్థానాన్ని మొదలుపెట్టి, చిన్నచిన్న క్యారెక్టర్లతో సినిమాల్లో సైడ్ విలన్‌గా, అసిస్టెంట్ ఫైట్ మాస్టర్‌గా, అగ్ర నటులు శోభన్ బాబు, విజయ్ కాంత్, చిరంజీవి, బాలకృష్ణ తదితర హీరోలకు డూప్ గా పని చేయడం జరిగింది. కఠోర దీక్షతో సినీ పరిశ్రమలో నిలదొక్కుకొని డైరెక్టర్ ప్రశాంత్ వర్మ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని హనుమాన్ సినిమాకు స్టంట్ కొరియోగ్రాఫర్ గా వైవిధ్యమైన స్టంట్ కొరియోగ్రాఫర్ చేసి నేషనల్ అవార్డు పొందడం ఆదోని పట్టణంతో పాటు ఆంధ్ర రాష్ట్రానికి గర్వకారణమని చెప్పవచ్చు. స్టంట్ మాస్టర్ నందుకు భార్య పార్వతి, కొడుకు లీలా ధనరాజ్ ఉన్నారు.

ఆదోనిలో కర్ర సాము నేర్చుకొని... నేషనల్ అవార్డు రావడం గర్వంగా ఉంది : నందు, స్టంట్ కొరియోగ్రాఫర్

ఆదోని పట్టణంలో హనుమంతప్ప, కిష్టప్ప, లచ్చన్న తిమ్మప్ప వద్ద కర్ర సాము నేర్చుకొని మా గురువు సీనియర్ ఫైట్ మాస్టర్ రాజు వద్ద అసిస్టెంట్ ఫైట్ మాస్టర్‌గా సినీ ప్రస్థానాన్ని మొదలుపెట్టి ఫైట్ మాస్టర్‌గా 35 ఏళ్లలో దాదాపు 400 సినిమాలు చేసిన తర్వాత హనుమాన్ సినిమా డైరెక్టర్ వర్మ ఇచ్చిన అవకాశంతో ఆ సినిమాకి స్టంట్ కొరియోగ్రాఫర్‌గా పనిచేయడంతో 71వ జాతీయ చలనచిత్ర అవార్డుల్లో నేషనల్ అవార్డు రావడం గర్వంగా ఉంది. నాకు జన్మనిచ్చిన ఆదోనికి నా తల్లిదండ్రులకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను.

సీపీఐకు వందేళ్లు : గిడ్డయ్య

▶▶ప్రజా వ్యతిరేక సమస్యలపై ఉద్యమిస్తాం

▶▶గుండ్రేవుల, వేదవతి ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి కొరకు ఉద్యమిస్తాం..

విశాలాంధ్ర - సి.బెళగల్ : భారతదేశ గడ్డపై సిపిఐ పార్టీ వందేళ్ళని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన సి.బెళగల్‌లో సీపీఐ సి.బెళగల్ మండల ప్రథమ మహాసభలను కర్నూలు రోడ్‌లో ఉన్న ఫంక్షన్ హాల్ నందు సీపీఐ మండల నాయకులు మల్లికార్జున అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా సీపీఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బి.గిడ్డయ్య, సీపీఐ జిల్లా సమితి సభ్యులు బి.రాజు ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బి.రంగస్వామి, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి మద్దూర్ చిన్నరాముడులు హాజరై మాట్లాడుతూ కర్నూలు జిల్లా సి.బెళగల్ మండలంలో నిత్యం కరువు కాటకాలతో సతమతమవుతుందని ఈ మండలం నిత్యం కరువు కాటకాలతో కొట్టుమిట్టాడుతూ సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని ఉపాధి దొరకక నిత్యం ఆయా గ్రామాల ప్రజలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లే దుస్థితి కొనసాగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో ఉన్న ప్రజాప్రతినిధులు, వ్యక్తులు ఎన్నికై ఉన్నతమైన హోదాల్లో పనిచేసినప్పటికీ కూడా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైందని అభివృద్ధి లేక విద్యావ్యవస్థ నిర్వీర్యమై, ఫ్యాక్షన్ కోరల్లో చిక్కుకుని వెనుకబాటుతనానికి గురైందని అన్నారు. సాంఘిక రాజకీయ ఆర్థిక అసమానతలను రూపుమాపా లని, ఎన్నో సంవత్సరాల పాటు పేద ప్రజలు ఆదరిస్తున్నారని, పీడిత, తాడిత, హరిజన గిరిజన వర్గాల ప్రజల పక్షాన నిలిచి వేలాది ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర సీపీఐ పార్టీకికి సొంతమని అన్నారు.గత కొన్ని దశాబ్దాలుగా నీరు విడుదల చేయగా గుండ్రేవుల ప్రాజెక్టు రైతులకు సాగు, తాగునీరుకై సీపీఐ ఉద్యమిస్తుందని ఈ సందర్భంలోనే జిల్లాలో ఉండే పెండింగ్ ప్రాజెక్టులపై, కరువు కాటకాలపై, జిల్లా సమగ్ర అభివృద్ధికై రావాల్సిన నిధులు నియామకాలు, పరిశ్రమలు విద్యాసంస్థలపై సమగ్రంగా చర్చించేందుకు కర్నూలు జిల్లా 24వ మహాసభలకు కర్నూల్ నగరం వేదిక కానుందని, ఈ మహాసభల సందర్భంగా ఎర్రదండు కవాతు, వేలాదిమంది ప్రజలతో ప్రదర్శన ఉంటుందని, మహాసభల విజయవంతానికై ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మహాసభ లో సి.బెళగల్ మండల నాయకులు వెంకటేష్, మద్దిలేటి, మురళి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం సి.బెళగల్ మండల నూతన కమిటీ ఎన్నిక. మండల కార్యదర్శిగా మల్లికార్జున, సహాయ కార్యదర్శులుగా శేషన్న, పకీరప్పతో పాటు 17 మందిని మండల సమితి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సింగిల్ విండో ఛైర్మన్ డి.శేఖర్‌కి సన్మానం

విశాలాంధ్ర - కర్నూలు : కల్లూరు మండల సొసైటీ సింగిల్ విండో చైర్మన్‌గా ఎన్నికైన పర్ల గ్రామానికి చెందిన డి.శేఖర్‌ని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో సింగిల్ విండో సొసైటీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి.రామచంద్రయ్య, రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం జిల్లా కార్యదర్శి పంపన్న గౌడ్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్పలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామచంద్రయ్య మాట్లాడుతూ కమ్యూనిస్టు కుటుంబం నేపథ్యమే కాకుండా రైతు కుటుంబానికి చెందిన డి.శేఖర్ సింగిల్ విండో సొసైటీ చైర్మన్‌గా ఎన్నిక కావడం అభినందించదగ్గ విషయమని కొనియాడారు. రైతు కుటుంబం నుంచి రావడం వల్ల రైతుల సమస్యలు స్వతహాగా తెలిసి ఉంటాయని, రైతు సమస్యల పరిష్కారం కోసం సొసైటీల ద్వారా అధికంగా రుణాలు ఇప్పించి రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించే విధంగా కృషి చేస్తాడని నమ్మకం కల్లూరు మండలం రైతులందరికీ ఉందని ఆయన కల్లూరు మండల ప్రజలకే కాకుండా జిల్లాలోని అందరికీ కావాల్సిన వ్యక్తి డి.శేఖర్ అని కొనియాడారు. ఆయన రైతుల అభిమానాన్ని చురగొని భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల మధ్య స్నేహ బావం ఎంతో ముఖ్యం

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల: జీవితంలో విద్యార్థి దశ మరుపు రానిదని అందులో స్నేహితుల మధ్య ఏర్పడే అనుభూతులు మరుపురానివి అని అందుకే తోటి విద్యార్థులతో పాటు సీనియర్, జూనియర్ విద్యార్థుల మధ్య స్నేహ బంధాలు బలంగా వుండాలి అని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కర్నూల్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కే.చిట్టి నరసమ్మ అన్నారు.ఆదివారం మెడికల్ కాలేజీలోని వైద్య విద్యార్థుల హాస్టల్ యందు నిర్వహించిన మిత్రుల దినోత్సవం కార్యక్రమానికి హాజరై స్నేహం గురించి వివరించి వైద్య విద్యార్థులుగా సమాజానికి ఎంతో సేవ చేయాల్సి ఉందని, ఎంతో కష్టపడి ఉన్నత విద్య అయిన వైద్య విద్యలో చేరాక అనవసర విషయాల్లో తెలిసో తెలియకో పాల్గొంటే భవిష్యత్ నాశనం అవుతుందని ఆమె తెలిపారు. అనంతరం సీనియర్, జూనియర్ విద్యార్థులు హాస్టల్లో మొక్కలు నాటి పరిసరాలను శుభ్రం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో యూజీ హాస్టల్ వార్డెన్ ప్రొఫెసర్ డాక్టర్ నాగేశ్వరరావు, డిప్యూటీ వార్డెన్ అసోసియేట్ ప్రొఫెసర్ డా.సోమ శేఖర్, అసిస్టెంట్ వార్డెన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.వెంకటేశ్వర్లు,పి.ఆర్.ఓ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జిల్లాలో నేరనియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు, నేరచరిత్ర గలవారికి, చెడు నడత కలిగిన వ్యక్తులకు ఆదివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

దత్తత తీసుకున్న గ్రామంపై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర - ఆదోని రూరల్: మండలంలోని సుల్తానాపురం గ్రామాన్ని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ దత్తత తీసుకుని పలు అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఆదివారం సుల్తానాపురం గ్రామంలో గుడిసె కృష్ణమ్మ సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛభారత్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గ్రామం యొక్క అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలని గ్రామ ప్రజలకు తెలిపారు. స్వచ్ఛభారత్ పట్ల ప్రజలకు అవగాహన కలిగే విధంగా డ్రైనేజి సుభ్రపరచడం,పుర వీధులలో చీపురు పట్టి చెత్త చెదారాన్ని తొలగించే కార్యక్రమంలో ఆమె పాలుపంచుకున్నారు. అనంతరం కాలనీలలో పర్యటించే ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యల పట్ల సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. కృష్ణమ్మ సేవా సమితి సభ్యులు టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుడిసె శ్రీరాములు, మాజీ ఎంపీపీ మురళి,మాజీ సర్పంచ్ మాధవ్, వడ్డేమాన్ గోపాల్, బాబురావు,తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో స్నేహితుల దినోత్సవం

విశాలాంధ్ర-పత్తికొండ: పట్టణంలోని హోసూర్ రోడ్డులో ఉన్న రూరల్ డెవలప్మెంట్ వృద్ధాశ్రమంలో అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవాన్ని ఆదివారం యువ స్పందన స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. యువ స్పందన సభ్యులు వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా యువ స్పందన సొసైటీ ఉపాధ్యక్షులు లక్ష్మన్న, కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ సమాజంలో అన్ని బంధాల కన్నా స్నేహ బంధం విలువైందన్నారు. అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవాన్ని వృద్ధుల నడుమ జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అనంతరం వృద్ధులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మారుతి, వెంకటేష్ నాయక్, యువ స్పందన సొసైటీ సభ్యులు మధుబాబు, గిరీష్, రంగస్వామి, చందు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర -పత్తికొండ: జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఏపీయూడబ్ల్యూజే నియోజకవర్గ అధ్యక్షులు ఎం.సాలు రంగడు డిమాండ్ చేశారు. ఆదివారం సాయిబాబా దేవాలయ ఆవరణంలో ఏపీడబ్ల్యూజే ముఖ్యుల సమావేశం గౌరవ అధ్యక్షులు ఎం.రంగన్న అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు నూతన అక్రిడియేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అర్హత కలిగిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీనియర్ జర్నలిస్టులకు బీహార్ రాష్ట్రం తరహాలో నెలకు రూ.15 వేలు పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈనెల 5న తలపెట్టిన జర్నలిస్టుల డిమాండ్స్ డే ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఏపీయూ డబ్ల్యూజే నియోజకవర్గ గౌరవ సలహాదారులు ఎం.నాగరాజు, మండల అధ్యక్షులు మధ్యాహ్నమయ్య, నాయకులు లక్ష్మీనారాయణ, మధుబాబు, వై.రంగన్న,హనుమంతు,రాజగోపాల్, రమేష్, రాజనారాయణ గుప్తా, పవన్, నూర్‌లు పాల్గొన్నారు.

నోడల్ అధికారులు వార్డుల్లో పర్యటించండి

నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశం

విశాలాంధ్ర- కర్నూలు సిటీ : నగరంలో ఇటీవల 52 వార్డులకు నియమించిన నోడల్ అధికారులు వార్డుల్లో సోమవారం నుండి పర్యటించాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. ఆదివారం ఆయన నోడల్ అధికారులు, విభాగాధిపతులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. సోమవారం నుంచి ఉదయం 7:30 గంటల నుండి 9గంటల వరకు ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో పర్యటించాలని, ఆస్తి, వినోద పన్నులు, ట్రేడ్ లైసెన్స్ రుసుములు, తాగునీటి కొళాయి చార్జీల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మొండి బకాయిదారులకు నోటిసులు జారీ చేయాలని ఆదేశించారు. మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ అద్దెలు, వియల్‌టి పన్నుల డిమాండ్లకు తగట్టు రాబట్టాలని పేర్కొన్నారు. టెలికాన్ఫరెన్స్‌లో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, విభాగధిపతులు, అధికారులు చెబుతున్నారు.

ప్రభుత్వ ఉత్తర్వులు ప్రజాస్వామ్య విరుద్ధం

▶▶పాఠశాలల్లో విద్యార్థి సంఘాల ప్రవేశాన్ని నిషేధించిన ప్రభుత్వ ఉత్తర్వులను దగ్ధం చేసిన ఏఐఎస్ఎఫ్ నాయకులు

▶▶ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు తప్పవని హెచ్చరిక

▶▶ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు సోమన్న, యస్.షాబీర్ భాష

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : విద్యార్థుల హక్కులను హరించేలా పాఠశాలల్లో విద్యార్థి సంఘాలు మరియు ఇతర రాజకీయ పార్టీలు ప్రవేశించకుండా నిషేధిస్తూ ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన ఉత్తర్వులను ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యస్ షాబీర్ భాష తీవ్రంగా ఖండించారు. ఆదివారం కర్నూలు నగరంలో కలెక్టర్ కార్యాలయం ముందు గాంధీ విగ్రహం ఎదుట ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి అశోక్ అధ్యక్షతన నిరసన కార్యక్రమం నిర్వహించి, ఉత్తర్వుల కాపీలను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శి, డి.సోమ న్న, యస్ షాబీర్ భాషలు మాట్లా డుతూ, "విద్యార్థి సంఘాలు రాజకీయం కోసం కాదని, విద్యా ర్థుల సమస్యల పరిష్కారానికి, విద్యార్థులహక్కుల కోసం, విద్యా రంగంలో ఉన్న అన్యాయాలపై పోరాటాలు నిర్వహిస్తాయని. ఈ పద్ధతిలో విద్యార్థి సంఘాలపై నిషేధం విధించడం ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కే చర్య అని ఆరోపించారు. ప్రధానంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ , కార్పొరేట్ పాఠశాలలన్నీ కూటమి ప్రభుత్వ నాయకులవేనని శ్రీ చైతన్య, నారాయణ, భాష్యం ఈ పాఠశాలల ఫీజుల దోపిడీని పుస్తకాలను అధిక ధరలు అమ్ముకోవడానికీ, విద్యను వ్యాపారం చేసుకోవడానికి వారు మేలుకోసమే ఉత్తర్వులని జారీ చేయడం జరిగింది అన్నారు. విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు, ప్రజా జీవితంపై అవగాహన, హక్కులు మరియు బాధ్యతలను విద్యార్థి సంఘాలు తెలియచేస్తాయని పేర్కొన్నారు. ఈ ఉత్తర్వులు విద్యార్థి హక్కులపై దాడిగా భావిస్తూ, తక్షణమే వెనక్కి తీసుకోవాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైన విద్యార్థి ఉద్యమాలు చెప్పడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు, అభిరామ్, నగర నాయకులు, నాని, రఘు,పండు, శ్రీకావ్య, ఆఫిఫా, దీపిక, రియా, మధు, బన్ని, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యను వ్యాపారం చేయొద్దు..

విశాలాంధ్ర - దేవనకొండ: విద్యార్థుల హక్కులు హరించేలా పాఠశాలల్లో విద్యార్థి సంఘాలు ఇతర రాజకీయ పార్టీలు ప్రవేశం నిషేధం విధిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను వెనక్కు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యాశాఖ జారీ చేసిన జీవో కాపీలను దేవనకొండ తాసిల్దార్ కార్యాలయం ఎదుట దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు మనోజ్,జవీద్,అంజి, రాజేష్,సాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉత్తర్వు కాపీలు దగ్ధం..

విశాలాంధ్ర - పెద్దకడబూరు : ప్రభుత్వ ఉత్తర్వులు ప్రజాస్వామ్య విరుద్ధంగా ఉన్నాయని ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు జాఫర్ పటేల్, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి షేక్షావలి విమర్శించారు. ఆదివారం మండల కేంద్రమైన పెద్దకడబూరులోని స్థానిక గ్రామంలోని స్థానిక బస్టాండ్ ఆవరణంలో పాఠశాలల్లోకి విద్యార్థి సంఘాల ప్రవేశాన్ని, ప్రజా సంఘాల నేతలు వెళ్లకూడదని జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులను దగ్ధం చేశారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు మహబూబ్, అల్లా భకాష్, దాదాపీర్, వలి, ఏఐవైఎఫ్ మండల సహాయ కార్యదర్శి అల్లా బకాష్‌లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ఆదోని రూరల్: ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వులు ప్రజాస్వామ్య విరుద్ధమని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి దస్తగిరి అన్నారు. ఆదివారం వైఎంజి సర్కిల్లో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఉత్తర్వులను దహనం చేశారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు శివ,హాజీ,రవి, వినోద్,నాని,వంశీ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డ్‌లో మౌలిక వసతులపై ఆరా..!

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు రూరల్ : ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ను సందర్శించి అక్కడికి వచ్చిన రైతులతో సమావేశమై వారి సమస్యలను అడిగి రైతుల కష్టాలు,మౌలిక వసతుల లోపాలు, మార్కెట్ యార్డ్‌లో నెలకొన్న వాస్తవ పరిస్థితులను వైసీపీ సీనియర్ నాయకుల బుట్టా శివ నీలకంఠ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బుట్టా శివ నీలకంఠ మాట్లాడుతూ, "రైతులు దేశానికి వెన్నెముక అని,వారిని గౌరవించడమే మన బాధ్యత" అని,రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మార్కెట్ యార్డ్ కు వచ్చిన రైతులకు విశ్రాంతి కోసం నిర్మించబడిన రైతు విశ్రాంతి భవనం అసంపూర్తిగా ఉండటాన్ని గమనించి,తక్షణమే దానిని మరమ్మతులు చేసి పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తేవాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి ముగితి విరుపాక్షి రెడ్డి, రాష్ట్ర చేనేత విభాగం సంయుక్త కార్యదర్శి మాచాని వెంకటేష్,జిల్లా అధికార ప్రతినిధి కే.సునీల్ కుమార్,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమ్ము రాజశేఖర్, జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు మహబూబ్ బేగ్,పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు, నియోజవర్గ యూత్ అధ్యక్షుడు బోయ రాజు,విభాగం పట్టణ అధ్యక్షులు బోయ శ్రీనివాసులు,18 వ వార్డు ఇన్చార్జి సోమేష్,అనీఫ్,సోషల్ మీడియా రవికుమార్,5 వ వార్డు ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నగరంలో పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించామని, ప్రధాన రహదారులపై రాత్రివేళల్లో స్వచ్ఛత పనులను ప్రారంభించామని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అన్నారు. ఆదివారం ఆయన పూల బజార్, పాత ఈద్గా, బళ్లారి చౌరస్తా తదితర ప్రాంతాల్లో రాత్రిపూట జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పగటిపూట ప్రధాన రహదారులపై పారిశుద్ధ్య పనులను నిర్వహించడానికి ట్రాఫిక్ ఆటంకం కలుగుతుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని రాత్రి 10 గంటల నుండి తెల్లవారుజామున 5 గంటల వరకు రాత్రి వేళలో ప్రధాన రహదారులపై స్వచ్ఛత పనులు ప్రారంభించామన్నారు. సుమారు 100 మంది పారిశుద్ధ్య సిబ్బంది, ప్రత్యేక వాహనాలతో ఆదివారం నుండి పనులు ప్రారంభించామన్నారు. రహదారులను శుభ్రం చేసే 3 స్లీపింగ్ యంత్ర వాహనాలను సైతం వినియోగిస్తున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తనిఖీదారులు మునిస్వామి, జిలాని, వలి, తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య

విశాలాంధ్ర - క్రిష్ణగిరి : అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని పోతుగల్లు గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు పోతుగల్లు గ్రామానికి చెందిన బోయ మాదన్న(55) వ్యవసాయ కూలి పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. తనకున్న నాలుగు ఎకరాల పొలంలో పంట సాగు చేశాడు పెట్టుబడి కొరకు రూ.7 లక్షలు అప్పు చేశాడని వారు తెలిపారు. వర్షాలు సకాలంలో కురవడం లేదు పొలంలో ఐదు బోర్లు వేస్తే ఒక్క బోర్‌లో నీళ్లు పడ్డాయి పంటలు పడితే గిట్టుబాటు ధర లేదని అప్పులు ఎలా తీర్చాలని మనస్థాపానికి గురై పొలంలో జూన్ నెల 31వ తేదీ పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన బంధువులు కోడుమూరు ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు మెరుగైన చికిత్స కొరకు కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు వారు తెలిపారు. కొడుకు బోయ మధు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై కృష్ణమూర్తి తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కూతుర్లు కుమారుడు ఉన్నారు. ప్రభుత్వం మా కుటుంబాన్ని ఆదుకోవాలని కుటుంబం సభ్యులు కోరారు.

ఇలా అయితే ఎలా..!

విశాలాంధ్ర - చిప్పగిరి : మంచినీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో అక్రమంగా విద్యుత్ మోటర్లు అమర్చుకొని వీటిని మంచి నీటిని సరఫరా చేసుకోవడంతో గ్రామ గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. మండల పరిధిలోని నంచర్ల గ్రామమునకు ఎలాంటి మంచినీటి సౌకర్యం లేకపోయినప్పటికీ గ్రామములోనే బోర్లు ద్వారా మూడు రోజులకు ఒకసారి మంచినీటి ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేయడం జరుగుతుందని అయితే మంచినీటి సరఫరా సమయంలో కొంతమంది అక్రమముగా కుళాయిలకు విద్యుత్ మోటర్లు అమర్చుకొని నీటి సంపులను నింపుకుంటున్నారని దీంతో మంచి నీటి సమస్య తీవ్రతరం అవుతున్నాయని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత పంచాయతీ అధికారులు అక్రమంగా కొళాయిలకు విద్యుత్ మోటర్లు అమర్చిన వారిపై కఠిన చర్యలు తీసుకొని మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని గ్రామస్తులు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

నేడు నగరపాలకలో 'ప్రజా ఫిర్యాదుల' స్వీకరణ

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 గంటల నుండి కార్యక్రమం ప్రారంభం అవుతుందని, అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. నగర పరిధిలోని ప్రజలకు తమ కాలనీల్లో ఏవైనా స్థానిక సమస్యలుంటే, లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. సమస్యకు నిర్దేశిత గడువులోపు పరిష్కారం లభిస్తుందని, సమస్య పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు https://Meekosam.ap.gov.in నందు చూడవచ్చని పేర్కొన్నారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

వాసవి మాత విగ్రహ పునఃప్రతిష్ట

విశాలాంధ్ర - వెలుగోడు : వెలుగోడు మండలం వెలుగోడు గ్రామంలో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి నూతన దేవాలయ పునః ప్రతిష్ట కార్యక్రమం ముఖ్య అతిథులు పరమ పూజ్య శ్రీ శ్రీ ప్రజ్ఞానంద సరస్వతి ఆశీస్సులతో ఈ నెల 4వ తేదీ నుంచి ఆరవ తేదీ వరకు కన్యకా పరమేశ్వర దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో సుమారు 6.5 సెంట్ల విస్తీర్ణంలో అధునాతన సౌకర్యాలతో భారీ బడ్జెట్ తో నిర్మించిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ పునఃప్రతిష్ట అత్యంత వైభవంగా నిర్వహించబడును. ఆర్యవైశ్యులు , అమ్మవారి భక్తాదులు పాల్గొని విజయవంతం చేయాలని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు లాలం సుధాకర్ తెలిపారు. ఆరవ తేదీన వాసవి మాత పెనుగొండ క్షేత్ర పీఠాధిపతి శ్రీ ప్రజ్ఞనంద సరస్వతి ఆధ్యాత్మిక ప్రవచనము కార్యక్రమం ఉంటుందని అన్నారు.ఆలయ పునః ప్రతిష్ట కార్యక్రమం లో భాగంగా 4 తేదీ సోమవారం గణపతి పూజ, కంకణధారణ,గోపూజ తోపాటు పట్టణం లో దేవతా మూర్తుల గ్రామోత్సవం నిర్వహించ బడునని అన్నారు. లలిత భక్తులచే కోలాట కార్యక్రమం ఉంటుంది. అదేరోజు సాయంత్రం మంగళహారతి, ప్రసాద వితరణ ఉంటుందని అన్నారు. 5తేదీ మంగళవారం చండి హెూమం, నివేదన, మంగళహారతి సాయంత్రం 6గంటలకు సామూహిక కుంకుమార్చన ఉంటుందని చెప్పారు. ఆరవ తేదీ ఉదయం 8గంటలకు ప్రాతఃకాల పూజ , క్షీర తర్పనాలు, యంత్రాభిశేఖాలు, శిఖర కలశ ప్రతిష్ట , ద్వజ ప్రతిష్ట, దేవతామూర్తుల ప్రాణ ప్రతిష్ట , బలిదానము, పూర్ణాహుతి కలశ ఉద్వాసన, మంగళహారతి , తీర్థ ప్రసాద వితరణ ఉంటుందని అన్నారు. మధ్యాహ్నము ఒంటిగంటకు వాసవి కమిటీ ఆధ్వర్యంలో వాసవి రైస్ మిల్లు నందు భక్తాదులకు అన్నదాన కార్యక్రమము ఉంటుందని తెలిపారు. ఆ తర్వాత పట్టణములోని సుమారు 400 మంది ఆర్యవైశ్య మహిళలకు ఓడి బియ్యం , మహిళా మండలి అధ్యక్షురాలు లాలం మాదవి, కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించ బడునని అన్నారు.

పెట్టుబడి భవిష్యత్తుకు భరోసా

జెబిఆర్ ఇన్ఫ్రా ప్రాజెక్టు సీఈవో జయభారత్ రెడ్డి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : సరైన ప్రాంతాన్ని ఎంచుకొని సరైన ప్రాంతంలో ఆలోచించి పెట్టే పెట్టుబడి భావితరాల భవిష్యత్తుకు ఎంతో భరోసను అందిస్తుందని జెబీఆర్ ఇన్ఫ్రా ప్రాజెక్టు సీఈవో సిహెచ్ జయభారత్ రెడ్డి పేర్కొన్నారు. 44వ జాతీయ రహదారిలోని ఉలిందకొండ గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా ప్రారంభించిన అంజనాద్రి గ్రీన్ ఫార్మ్ వెంచర్లలో ఆదివారం కస్టమర్ల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నారాయణ విద్యాసంస్థల డీన్ పి.రామలింగేశ్వర్ రెడ్డి, సురేష్, 28వ వార్డు కార్పొరేటర్ నారాయణరెడ్డి, వైసిపి నాయకులు భీమేశ్వర్ రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, డాక్టర్ భాస్కర్, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిహెచ్ జయ భారత్ రెడ్డి మాట్లాడుతూ స్నేహితుల దినోత్సవం రోజున కస్టమర్లతో కలిసి ఆత్మీయ సమావేశాన్ని జరుపుకోవడం మంచి పరిణామం అని పేర్కొన్నారు. 15 ఏళ్ల క్రితం బళ్లారి చౌరస్తా, పెద్దపాడు తదితర ప్రాంతాల్లో స్థలాలు తక్కువ ధరకే వచ్చేయని, అప్పుడు ఆలోచించి స్థిరాస్తి కొన్నవాళ్లు లక్ష్యాధికారుల య్యారన్నారు. సరైన సమయంలో నిర్ణయం తీసుకొని వారు అప్పుడు ఇప్పుడు ఎప్పుడు స్థిరాస్తి కొనలేరన్నారు. కిరాస్తికి ఎప్పుడు పెరిగే స్వభావ మాత్రమే ఉంటుందన్నారు. అయితే ఒక్కొక్కసారి రియల్ ఎస్టేట్ వ్యాపారంలో వెయిటింగ్ సమయం నడుస్తుందని, ఇలాంటి సమయంలోనే ఆలోచించి స్థిరాస్తిపై పెట్టుబడి పెడితే కొంతకాలానికి మంచి మంచి ధర పెరిగి లాభాలను తెచ్చిపెడుతుందన్నారు.ఆహ్లాదం కొరకు ఊటీ, గోవా వెళ్లాలని ఆలోచిస్తారని, అలా వెళ్లలేని వారి కోసం అక్కడ దొరికే సదుపాయాలన్నీ అంజనాద్రి గ్రీన్ ఫార్మ్స్‌లో కల్పిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. హైదరాబాదు బెంగళూరు 44వ జాతీయ రహదారిని ప్రత్యేక క్యారిడార్ గా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వెంచర్ సమీపంలోనే ఇంటర్నేషనల్ హెూటల్ త్వరలోనే ప్రారంభం కానుందని, రాబోయే రోజుల్లో ఈ ప్రాంతంలో ఊహించని అభివృద్ధి జరుగుతుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. వెంచర్లో అంతర్గతంగా రోడ్లు, డ్రైనేజీ విద్యుత్ సప్లై, స్విమ్మింగ్ పూల్, బాస్కెట్బాల్ కోర్ట్ తదితర అభివృద్ధిని చేసినట్లు ఆయన వెల్లడించారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆగస్టు నెలలో ఒక్కో సెంటు ధరపై రూ 50వేల రూపాయలు బోనస్ ప్రకటించినట్లు తెలిపారు. సెప్టెంబర్1 నుంచి సెంటు ధర మూడున్నర లక్షలకు లభిస్తుందన్నారు. పరిమిత ప్లాట్లు అందుబాటులో ఉన్నాయని, ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

'క్రెడాయ్' సామాజిక బాధ్యత అభినందనీయం

- -నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్
- -గడియారం ఆసుపత్రి నిర్వహణ క్రెడాయ్‌కి అప్పగింత
- -ఎంవోయూపై కమిషనర్, క్రెడాయ్ ప్రతినిధుల సంతకాలు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : ప్రముఖ రియల్ ఎస్టేట్ రంగ సంస్థ కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్) సామాజిక బాధ్యతగా చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ కొనియాడారు. ఆదివారం కమిషనర్ క్యాంపు కార్యాలయంలో పాతబస్తీలోని గడియారం ఆసుపత్రి నిర్వహణ బాధ్యతలను క్రెడాయ్ సంస్థకు బదలాయింపునకు సంబంధించిన ప్రక్రియ పూర్తి చేశారు. కమిషనర్, క్రెడాయ్ సంస్థ జిల్లా చైర్మన్ గోరంట్ల రమణ ఎంవోయూపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పాతబస్తీలో దశాబ్దాల చరిత్ర కలిగిన గడియారం ఆసుపత్రికి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు స్వచ్ఛందంగా, సామాజిక బాధ్యతగా క్రెడాయ్ సంస్థ ముందుకొచ్చిందన్నారు. రాబోయే పదేళ్ళ పాటు నిర్వహణ బాధ్యతలను అప్పగించామని, శనివారం ఈ తీర్మానానికి పాలకవర్గం ఆమోదం తెలిపిందన్నారు. ఈ పరిణామం వల్ల గడియారం ఆసుపత్రి సమీప ప్రాంతాల ప్రజలకు ఎంతో ఉపయోగకరమని, గడియారం ఆసుపత్రి అభివృద్ధి కోసం క్రెడాయ్ సంస్థకు కార్పొరేషన్ తరపున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.క్రెడాయ్ సంస్థ జిల్లా చైర్మన్ గోరంట్ల రమణ మాట్లాడుతూ.. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ సూచనల మేరకే గడియారం ఆసుపత్రిని పదేళ్ల పాటు దత్తత తీసుకోవడం జరుగుతుందన్నారు. తొలుత రూ.20 లక్షలతో ఆధునికీకరణ పనులు చేపడతామని, మంత్రి, అధికారుల సహకారంతో ఆసుపత్రిలో వైద్య సిబ్బంది పెంపునకు కృషి చేస్తామన్నారు. ఇప్పటికే ఆసుపత్రి ఆధునికీకరణ పనులకు ప్రణాళికలు రూపొందించామని, త్వరలో పనులను ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ యన్.చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ క్రిష్ణలత, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, సూపరింటెండెంట్ మంజూర్ బాష, క్రెడాయ్ సంస్థ సభ్యులు జి.సాయిరాం రెడ్డి, సురేష్ కుమార్ రెడ్డి, గోవర్ధన్, ప్రకాష్, రంగనాథ్ రెడ్డి, డాక్టర్ గోపికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి, భక్త కనకదాసు విగ్రహాల

ప్రతిష్ట మహెూత్సవాలు

విశాలాంధ్ర - పెద్దకడబూరు : పెద్దకడబూరు మండల పరిధిలోని ముచ్చిగిరి గ్రామంలో వాల్మీకి సంఘం గ్రామ కమిటీ, కురువ సంఘం గ్రామ కమిటీ మరియు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ వాల్మీకి మహర్షి, శ్రీ భక్త కనకదాసు విగ్రహాల ఆవిష్కరణ మహెూత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఉదయం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శ్రీ వాల్మీకి మహర్షి, శ్రీ భక్త కనకదాసు విగ్రహాలకు శుద్ది పూజా కార్యక్రమాలు జరిగాయి. నేడు అనగా సోమవారం స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సర శ్రావణ మాస శుక్ల దశమి ఉదయం 11.45 నిమిషాలకు సరియగు తుల లగ్న శుభముహూర్తం నందు శిఖర, శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహావిష్కరణ శ్రీ భక్త కనకదాసు విగ్రహావిష్కరణలు వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య అత్యంత భక్తిశ్రద్ధలతో జరుగుతున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. మధ్యాహ్నం శ్రీ వాల్మీకి మహర్షి, శ్రీ భక్త కనకదాసు విగ్రహాల ఆవిష్కరణకు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. సాయంత్రం గ్రామ పురవీధుల

గుండా డప్పు వాయిద్యాల మధ్య శ్రీ వాల్మీకి మహర్షి, శ్రీ భక్త కనకదాసు చిత్రపటాలతో ఊరేగింపు జరుగుతుంది.

మహర్షుల విగ్రహావిష్కరణను జయప్రదం చేయండి

ముచ్చిగిరి గ్రామంలో నేడు అనగా సోమవారం జరిగే శ్రీ వాల్మీకి మహర్షి, శ్రీ భక్త కనకదాసు విగ్రహాల ఆవిష్కరణలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని గ్రామ పెద్దలు కురువ కట్లుకట్టే పరిశప్ప తాత, బెళగల్ దుబ్బ అంజినయ్య, నాగప్ప, హనుమంతు, నాగేష్, బెళగల్ బుడ్డప్ప, బుడ్డోడు, బెల్లమయ్య, వెంకటేష్, పులిగిలి ఈరన్న, నన్నేసాబ్, రోగిలి యల్లప్ప పిలుపునిచ్చారు. మహర్షుల విగ్రహావిష్కరణలో పాల్గొని వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

పార్లపల్లి గ్రామంలో కన్నులపండువుగా వాల్మీకి విగ్రహ పతిష్ఠ మహెూత్సవం

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు రూరల్ : కర్నూలు జిల్లా,ఎమ్మిగనూరు మండల పరిధిలోని పార్లపల్లె గ్రామంలో శ్రీ వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో భక్తబృందం, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొని వేదంపండితులు కర్నూలు గురు ఆంజనేయశర్మ అధ్యక్షతన వేదపండితులు పాల్గొని ఆదివారం ఉదయం ప్రాత:కాలపూజ, ప్రతిష్ఠాహెూమము ,11:58 ని॥లకు తులా లగ్నమందు మంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట, కళాన్యాసము, ప్రాణప్రతిష్ట కక్షాజ్వాల కూష్మాండబలి, పూర్ణాహుతితో వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవ కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్దలతో వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదంపండితులు కర్నూలు గురు ఆంజనేయశర్మ మాట్లాడుతూ శ్రావణ మాసం శనివారం దేవతల ఆహ్వానము, జలాధివాసము, ధాన్యాధివాసం, శయ్యాధివాసములు, హెూమములు నిర్వహించామని, ఆదివారం ఉదయం ప్రాత:కాలపూజ, ప్రతిష్ఠాహెూమం, ఉదయం గం 11:58 ని॥లకు తులాలగ్నమందు మంత్ర ప్రతిష్ట, వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట కన్నులు పండువుగా నిర్వహించామని, అనంతరం కళాన్యాసము, ప్రాణప్రతిష్ట కక్షాజ్వాల కూష్మాండబలి, పూర్ణాహుతి అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించామని తెలిపారు.సర్వ దోషాలు వైదొలుగుటకు నిర్వహించే కార్యక్రమాలే ప్రతిష్టా కార్యక్రమం అని తెలిపారు. మనం తెచ్చిన శిల్పాలకు జీవంను పోసే కార్య క్రమాలే ప్రతిష్టా కార్యక్రమాలని, అప్పుడే మనం మన మొక్కలు చెల్లించి, ప్రత్యేక పూజలు చేసుకుంటే ఫలితం ఉంటుందని తెలిపారు. అందుకే ప్రాణ ప్రతిష్టా కార్యక్రమాన్ని ఎటువంటి విఘ్నాలు కలుగకుండా దిగ్విజయంగా పూర్తి చేశామని తెలిపారు.

వృద్ధాశ్రమంలో స్నేహితుల దినోత్సవం

విశాలాంధ్ర-పత్తికొండ: పట్టణంలోని హెూసూర్ రోడ్డులో ఉన్న రూరల్ డెవలప్మెంట్ వృద్ధాశ్రమంలో అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవాన్ని ఆదివారం యువ స్పందన స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. యువ స్పందన సభ్యులు వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా యువ స్పందన సొసైటీ ఉపాధ్యక్షులు లక్ష్మన్న, కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ సమాజంలో అన్ని బంధాల కన్నా స్నేహ బంధం విలువైందన్నారు. అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవాన్ని వృద్ధుల నడుమ జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అనంతరం వృద్ధులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఉపాధ్యాయులు మారుతి, వెంకటేష్ నాయక్, యువ స్పందన సొసైటీ సభ్యులు మధుబాబు, గిరీష్, రంగస్వామి, చందు తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్ సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

విశాలాంధ్ర -కర్నూలు సిటీ : వ్యవసాయ రంగంలో డ్రోన్ సాంకేతికతను రైతులు అందిపుచ్చుకోవాలని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి అన్నారు. ఆదివారం ఉలిందకొండ వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు యుద్ధం వెంకటరమణ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డికి యుద్ధం కుటుంబ సభ్యులు, కూటమి నాయకులు,కార్యకర్తలు గజమాలతో స్వాగతిస్తూ.. ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్‌కేవీవై పథకం 2024-25లో భాగంగా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పాణ్యం నియోజకవర్గంలోని లక్ష్మీపురం, నన్నూరు గ్రామ రైతులకు 80 శాతం సబ్సిడీతో కిసాన్ డ్రోన్లను పంపిణీ చేసినట్లు తెలిపారు.వ్యవసాయ ఆధునీకీకరణకు ప్రభు త్వం కృషి చేస్తుందని, డ్రోన్ సాంకేతికతతో రైతులు ఎరువులు, పురుగుల మందుల పిచికారి సులభతరం అవుతుందని అన్నారు. డ్రోన్ మొత్తం ధర రూ.98వేలు కాగా 80 శాతం సబ్సిడీ రూ.78,0000, రైతువాటా రూ.19,6000తో కిసాన్ డ్రోన్‌లను రైతులకు అందజేస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 800 గ్రామస్థాయి కిసాన్ సమైఖ్యలను ఏర్పాటు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. రాష్ట్రాన్ని నెంబర్-1 గా తీర్చిదిద్దే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విదేశీ పర్యటనలు చేస్తూనే రాష్ట్రానికి పరిశ్రమలు రాబట్టేందుకు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే చెప్పారు. దేశంలో పేరు ఎన్నిక గల పారిశ్రామిక వేత్తల చూపు ఓర్వకల్లువైపు ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన విధంగా ఓర్వకల్లు ప్రాంతాన్ని చంద్రబాబు నాయుడు 2016 లోనే పారిశ్రామిక హబ్ గా ప్రకటించినట్లు గుర్తు చేశారు.

ఇప్పటికే పేరెన్నిక గల జయరాజు స్టీల్ ప్లాంట్, విమానాశ్రయం, సోలార్ వంటివి ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఓర్వకల్లు మండలానికి సెమీ కండక్టర్, రిలయన్స్, సివిక్ తో పాటు 300 ఎకరాల్లో 7000 కోట్ల బడ్జెట్ తో డ్రోన్ హబ్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందని చెప్పారు.పార్టీ అభ్యున్నతి కోసం కష్టపడి పనిచేసే వారికి తప్పక నామినేటెడ్ పదవులు వస్తాయని చెప్పడానికి యుద్ధం వెంకటరమణ ఒక ఉదాహరణగా పేర్కొన్నారు. అనంతరం యుద్ధం వెంకటరమణ మాట్లాడుతూ ఉలిందకొండ సహాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడిగా పదవి దక్కడం సంతోషంగా ఉందన్నారు. సహకార పరపతి సంఘ సభ్యులందరికీ ప్రభుత్వం నుండి అందించే పథకాలు ప్రతి ఒక్కరికి తన వంతు బాధ్యతగా చేరవేసేందుకు కృషి చేస్తానన్నారు. రైతులకు సకాలంలో అన్ని రకాల సేవలు పొందేందుకు ప్రత్యేక చొరవ చూపుతానని స్పష్టం చేశారు. అంతకు ముందు గ్రామంలో కూటమి శ్రేణులతో కలిసి బాణసంచా పేలుస్తూ, డప్పు వాయిద్యాలు నాయకులు, కార్యకర్తలు కేరింతల మధ్య భారీ ర్యాలీ చేపట్టారు. అభిమానుల మధ్య యుద్ధం వెంకట రమణ తన ప్రమాణ స్వీకారాన్ని పూర్తి చేశారు. నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి గౌరు వెంకట రెడ్డి, యువ నాయకులు గౌరు జనార్దన్ రెడ్డి , టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు టీటీడీ బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్ , ఏపీ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి,నియోజకవర్గం పరిశీలకులు అదేన్న ,రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, కూటమి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఏపీకి భారీ ఎత్తున పరిశ్రమలు

పెట్టు బడులు పెట్టుటకు ముందుకు వస్తున్న పారిశ్రామిక వేత్తలు

పరిశ్రమ శాఖా మంత్రి టీజీ భరత్..

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఏపీలో 10 వేల కోట్ల పెట్టు బడులు పట్టుటకు సింగపూర్ ప్రభుత్వంతో పాటు అక్కడి పారిశ్రామిక వేత్తలు ముందుకు వచ్చారని విజన్ కలిగిన నాయకుడు చంద్రబాబు నాయుడు సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమంలో ముందుకు పోతుందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. ఆదివారం మౌర్యన్‌లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు, లోకేష్ లాంటి విజన్ కలిగిన నాయకుల సారధ్యంలో పనిచెయ్యడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. 2019 నుండి 2024 వరకు రాష్ట్రంలో విధ్వంస పాలన కారణంగా పెట్టు బడు రాకపోగా, ఉన్నపరిశ్రమలు ఇతర రాష్ట్రాల కు తరలి పోయారన్నారు. సింగపూర్ ప్రభుత్వం ఏపీ కి అపాయింట్ మెంటు కూడా ఇవ్వకూడదని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. 2024లో చంద్రబాబు నాయుడు పై నమ్మకం తో ఆయన సింగపూర్ ప్రభుత్వం తో మాట్లాడి ఒప్పించడం జరిగింది అన్నారు. సింగపూర్ లో సీఈఓ లు ,పారిశ్రామిక వేత్తలతో 30 మీటింగ్‌లు పెట్టి ఏపీలో పెట్టుబడులు పెటాలని, మీకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి కావలసిన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. అమరావతితో పాటు పోర్టు లలో పెట్టు బడు లు పెట్టు టకు వారు ముందుకు వచ్చారన్నారు.5 సంవత్సరాల విధ్వంస పాలన నుండి ప్రజల నమ్మకం ను వమ్ము చేయకుండ 13 నెలల పాలనలో ఇంత పెద్ద ఎత్తున పెట్టు బడు లు రావడం చంద్రబాబు నాయుడు పై నమ్మకంతో సాధ్యమైనదన్నారు. ఆగస్ట్15 ఉంది మహిళల కు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరుగుతుందని. రాష్ట్ర ఆదాయం పెరుగుతె మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయడం సాధ్యమైతుందన్నారు. 5 సంవత్సరాల ల్లో 20 లక్షల మంది కి ఉద్యోగాలు కల్పిస్తామని, అమరావతి ప్రపంచంలో ఒక అత్యంత ముఖ్యమైన నగరము అవుతుందన్నారు. వైసీపీకి నాయకులు తప్పుడు ప్రచారం చేస్తూ, వారి సొంత మీడియాలో తప్పుడు రాతలు రాస్తున్నారని విమర్శించారు. కర్నూలు జిల్లాకు ఇప్పటికే 10 వేల కోట్ల పెట్టు బడులు. వచ్చాయని, తొందరలోనే పై లె ట్ శిక్షణ కేంద్రం పెట్టడం తోపాటు హైకోర్టు బెంచ్ రాబోతోందది అన్నారు. పత్తికొండ ప్రజల చిరకాల వాంఛ అయిన టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ 6 మసాల్లో పూర్తి చేస్తా మన్నారు.కర్నూలు జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామని.జిల్లాలో పెండింగులో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తా మన్నారు. వైసీపీకి మద్యం కుంభకోణంలో ఇరుక్కున్నదని, 5 సంవత్సరాలు మద్యం అమ్మకాలు డిజిటల్ బదిలీలు యందుకు చే య లేదని ప్రశ్నించారు. తప్పులు చేస్తే చర్యలు తప్పవన్నారు. రాష్ట్రంలో పెట్టు బడులు రాకుండా వైసీపీ నేతలు అడ్డుకున్నారని,వైసీపీ నేతలు పిచ్చి ఆలోచ నలు మని అభివృద్ధి కి సహకరించాలని కోరారు. రాష్ట్ర అభివృద్ధి విషయంలో తమిళనాడులో అన్ని పార్టీలు మాటమీద ఉంటాయన్నారు. వైసీపీ నేతలు ఇప్పటికైనా బుద్ధి తెచ్చు కొని సహకరించాలని కోరారు.